

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , మంగళవారం 03-03-2026 సంపుటి :02 సంచిక : 143 పేజీలు :04 వెల : 3.00


# రాహుల్‌ని ప్రధాని చేయడమే లక్ష్యం



వికారాబాద్, మార్చి 02: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు.ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు.తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.



# ఇరాన్‌తో యుద్ధం

## ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు

## ప్రధాని మోదీ ఫోన్

న్యూఢిల్లీ, మార్చి 2:
అమెరికా - ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్ చేశారు. ఇరాన్‌తో యుద్ధం, తాజా పరిణామాలపై నెతన్యాహుతో చర్చించారు. శాంతి దిశగా చర్యలు తీసుకోవాలని మోదీ కోరారు. ఫోన్ సంభాషణల తాలూకా విషయాలపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా సోమవారం ఓ పోస్టు పెట్టారు.ఆ పోస్టులో.. 'ప్రస్తుత పరిస్థితులపై చర్చించేందుకు ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో టెలిఫోన్‌లో మాట్లాడాను. తాజా పరిణామాలపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోందని చెప్పాను. పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నాను. యుద్ధాన్ని త్వరితగతిన నిలిపివేయాల్సిన అవసరాన్ని భారత్ పునరుద్ఘాటిస్తోంది' అని రాసుకొచ్చారు.ఇరాన్ దాడులపై గల్ఫ్ దేశాల సమావేశంఇరాన్ దాడులపై గల్ఫ్ దేశాలు సమావేశం నిర్వహించాయి. యూఏఈ, బహ్రెయిన్, ఒమన్, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 'ఇరాన్ దాడులను చూస్తూ ఊరుకోం. మమ్మల్ని మేం రక్షించుకుంటాం. దేశాలు ఇరాన్‌పై తిరిగి దాడి చేసే హక్కు మాకు ఉంది. మా పౌరుల రక్షణకు చర్యలు తీసుకుంటాం' అని గల్ఫ్ దేశాలు తేల్చి చెప్పాయి.

# రాజ్యసభ సభ్యుల ఎంపికపై కీలక చర్చ

## తెరపైకి పలువురి పేర్లు

వికారాబాద్, మార్చి 02:
వికారాబాద్ వేదికగా జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో రాజ్యసభ సభ్యుల ఎంపికపై పార్టీ అగ్రనేతలు మధ్య సోమవారం కీలక చర్చ జరిగింది. సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర నేతలను పార్టీ అగ్రనేతలు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయని బలమైన నేతలకు ఈ సీట్లు కేటాయించాలనే అంశంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఎంపీల రేసులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ వీ హన్మంతరావు, బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య పేర్లను ఈ సందర్భంగా వారు ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

2





2

# దుబాయిలో భయం భయం

## ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌తో యుద్ధం

## ఇరాన్ దాడులపై గల్ఫ్ దేశాల సమావేశం

# ఢిల్లీలో పాఠశాలలకు బాంబు బెదిరింపులు

## పోలీసుల విస్తృత తనిఖీలు




ఢిల్లీ, మార్చి 2
దేశ రాజధాని ఢిల్లీలో పలు పాఠశాలలకు ఇవాళ (సోమవారం) బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులతో వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇమెయిల్ ద్వారా పాఠశాలలలో బాంబులు పెట్టినట్లు హెచ్చరికలు పంపించారు. ముఖ్యంగా మయూర్ విహార్ ప్రాంతంలోని సాల్వాన్ పబ్లిక్ స్కూల్ తో పాటు పలు స్కూళ్లకు వచ్చిన బెదిరింపులు తీవ్ర ఆందోళనకు కారణమైంది.

**ఇమెయిల్ ద్వారా బెదిరింపులు..**
పాఠశాల యాజమాన్యానికి వచ్చిన ఇమెయిల్‌లో స్కూల్ ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు ఆగంతకులు పేర్కొన్నారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే పాఠశాల సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థులు, సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేసి పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

**రంగంలోకి దిగిన డాగ్ స్క్వాడ్..**
సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాంబు డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది సహాయంతో పాఠశాల మొత్తం తనిఖీలు నిర్వహించారు. ప్రతి తరగతి గది, ప్రాంగణం, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో పాఠశాల పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేశారు.

**బాంబు లేదని తేల్చిన పోలీసులు..**
విస్తృత తనిఖీల అనంతరం ఎలాంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని పోలీసులు వెల్లడించారు. ఇది తప్పుడు బెదిరింపు అయ్యి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఇమెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులు సైబర్ క్రైమ్ విభాగంతో కలిసి దర్యాప్తు ప్రారంభించారు.

**తల్లిదండ్రుల్లో ఆందోళన..**
ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. పిల్లల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ స్కూల్ యాజమాన్యాన్ని సంప్రదించారు. అధికారులు మాత్రం పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు

**భద్రతా చర్యలు కట్టుదిట్టం..**
ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీలోని పాఠశాలల వద్ద భద్రతను మరింత పెంచారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# రాజ్యసభ సభ్యుల ఎంపికపై కీలక చర్చ



వికారాబాద్, మార్చి 02:
వికారాబాద్ వేదికగా జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో రాజ్యసభ సభ్యుల ఎంపికపై పార్టీ అగ్రనేతలు మధ్య సోమవారం కీలక చర్చ జరిగింది. సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర నేతలను పార్టీ అగ్రనేతలు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయని బలమైన నేతలకు ఈ సీట్లు కేటాయించాలనే అంశంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఎంపీల రేసులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ వీ హన్మంతరావు, బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య పేర్లను ఈ సందర్భంగా వారు ప్రస్తావించినట్లు తెలుస్తోంది.రెండు రోజుల్లో రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించేలా పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ రాజ్యసభ సభ్యుల ఎంపికపై జరిగిన చర్చలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది, మాజీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీని తమిళనాడు నుంచి రాజ్యసభకు పంపేందుకు తెలంగాణ నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు.ఇంతకీ రాజ్యసభ ఎన్నికలు ఎప్పుడూ..?2026, ఫిబ్రవరి 18వ తేదీన రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం విడుదల చేసింది. 10 రాష్ట్రాల్లోని మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో ఈ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఆ జాబితాలో తెలంగాణ నుంచి 2 స్థానాలు ఖాళీ కానున్నాయి. బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పదవులు ముగియనున్నాయి. వీరి పదవి కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీల ఎన్నిక అనివార్యమైంది.

---

# అమెరికా - ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌తో యుద్ధం



న్యూఢిల్లీ, మార్చి 2: అమెరికా - ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్ చేశారు. ఇరాన్‌తో యుద్ధం, తాజా పరిణామాలపై నెతన్యాహుతో చర్చించారు. శాంతి దిశగా చర్యలు తీసుకోవాలని మోదీ కోరారు. ఫోన్ సంభాషణల తాలూకా విషయాలపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా సోమవారం ఓ పోస్టు పెట్టారు.ఆ పోస్టులో.. 'ప్రస్తుత పరిస్థితులపై చర్చించేందుకు ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో టెలిఫోన్‌లో మాట్లాడాను. తాజా పరిణామాలపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోందని చెప్పాను. పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నాను. యుద్ధాన్ని త్వరితగతిన నిలిపివేయాల్సిన అవసరాన్ని భారత్ పునరుద్ఘాటిస్తోంది' అని రాసుకొచ్చారు.ఇరాన్ దాడులపై గల్ఫ్ దేశాల సమావేశంఇరాన్ దాడులపై గల్ఫ్ దేశాలు సమావేశం నిర్వహించాయి. యూఏఈ, బహ్రెయిన్, ఒమన్, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 'ఇరాన్ దాడులను చూస్తూ ఊరుకోం. మమ్మల్ని మేం రక్షించుకుంటాం. దేశాలు ఇరాన్‌పై తిరిగి దాడి చేసే హక్కు మాకు ఉంది. మా పౌరుల రక్షణకు చర్యలు తీసుకుంటాం' అని గల్ఫ్ దేశాలు తేల్చి చెప్పాయి.

---

# జల్లికట్టులో విషాదం-ఎద్దు పొడిచి ముగ్గురి మృతి



తమిళనాడు, మార్చి 02: శివగంగై జిల్లాలో ఏర్పాటు చేసిన జల్లికట్టులో తీవ్ర విషాదం నెలకొంది. సోమవారం జరిగిన ఈ క్రీడలో ఎద్దు పొడవడంతో ముగ్గురు మరణించారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. స్థానికుల సహాయంతో వారందరినీ పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. జల్లికట్టు సందర్భంగా సరైన భద్రతా చర్యలు చేపట్టలేదని.. అందువల్లే ఇలా జరిగిందంటూ స్థానికులతో పాటు బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి.మరో వైపు ఈ ఘటనలో మరణించిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు ఇప్పటికే ఆసుపత్రికి చేరుకున్నారు. తమిళనాడులో జల్లికట్టు పోటీలను సంప్రదాయ క్రీడగా ప్రజలు జరుపుకొంటారు. ఈ క్రీడలను చూసేందుకు ఏపీ, తెలంగాణ ప్రజలు భారీగా తమిళనాడుకు తరలివస్తారు. పరుగులు తీస్తున్న పశువులను పట్టుకోవడానికి యువకులు ఉత్సాహంగా పోటీపడి పరుగెడతారు. ఇలాంటి సమయంలో కొన్నిసార్లు ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటుంటాయి.



# నేనైతే అతడిని జట్టులోనే ఉండనివ్వను





షాదాబ్ ఖాన్‌పై పాక్ మాజీ కెప్టెన్ సంచలన వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్ 8 దశలోనే పాకిస్థాన్ నిష్క్రమించిన విషయం తెలిసిందే. గ్రూప్ స్టేజి నుంచే తీవ్ర కష్టాలు పడుతూ గెలుస్తూ ఓడుతూ.. సూపర్ 8కు చేరుకుంది. ఆ జట్టు సీనియర్ ప్లేయర్ల ఫామ్ లేమి వల్ల పాక్‌కు ఓటమి తప్పలేదు. బాబర్ ఆజం, షాదాబ్ ఖాన్, షాహిన్ అఫ్రిది వంటి సీనియర్ ప్లేయర్లు తీవ్రంగా విఫలమయ్యారు. దీంతో పాక్ కెప్టెన్ పదవి నుంచి సల్మాన్ అలీ అఘాను తప్పిస్తారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తదుపరి కెప్టెన్‌గా షాదాబ్ ఖాన్, షాహీన్ అఫ్రిది పేర్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది.. షాదాబ్ ఖాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు.

విప్లవోద్యమం అంతం కాలేదు

'షాదాబ్ ఖాన్‌కు కెప్టెన్సీనా? అతడి ప్రదర్శన చూశారా? నాకే ఆ అవకాశం వస్తే కెప్టెన్సీ మాట అటు ఉంచితే.. అతడిని జట్టులోనే ఉండనివ్వను. కోచ్ మైక్ హెస్సెన్‌కు అతడికి మంచి సంబంధాలు ఉన్నాయి. అతడు కోచ్‌గా కొనసాగితే షాదాబ్ ఖాన్‌కు ఇంకా అవకాశాలు వస్తాయి. ఇస్లామాబాద్‌లో పీఎస్ఎల్‌లో ఉన్ననాటి నుంచి వారికి అనుబంధం ఉంది. అందుకే అతడికి వరుసగా అవకాశాలు లభిస్తున్నాయి. ప్రదర్శన పరంగా చూస్తే అతడు జట్టులో ఉండటానికే అర్హుడు కాదు. ప్రస్తుత పరిస్థితుల బట్టి చూస్తే జట్టుకు దూకుడుగా ఉండే కెప్టెన్ అవసరం. ఆ లక్షణాలన్నీ ఫఖర్ జమాన్‌లో ఉన్నాయి. అతడు కెప్టెన్ పదవికి సరిగ్గా సరిపోతాడు' అని షాహిద్ అఫ్రిది అన్నాడు. ఈ టోర్నీలో షాదాబ్ ఖాన్ 7 మ్యాచ్‌ల్లో 118 పరుగులు, 5 వికెట్లు మాత్రమే తీసిన విషయం తెలిసిందే








# భయం నీడలో బతుకుతున్నాం

బాలీవుడ్ నటి నోరా ఫతేహికి దుబాయ్‌తో మంచి అనుబంధం ఉంది. తరచూ అక్కడ స్టేజ్ షోలు చేస్తుంటారామె. ప్రస్తుతం దుబాయ్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఆమె తన భద్రత గురించి స్పందించారు. ఈ మేరకు ఆమె ఓ వీడియో విడుదల చేశారు. 'ప్రస్తుతం నేను దుబాయ్ నుంచి భారత్‌కు చేరుకున్నాను. క్షేమంగా ఉన్నాను. యుద్ధ దృశ్యాలు, బయట జరుగుతున్న పరిస్థితులు చూస్తుంటే వెన్నులో వణుకు పుడుతోంది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలతో నేను ఆధ్యాత్మికంగా, మానసికంగానూ పూర్తిగా అలసిపోయాను. సోషల్ మీడియాలోని వీడియోలు లోపలి నుంచి నన్నుకుదిపేస్తున్నాయి. ఈ ప్రపంచానికి ఇప్పుడు శాంతి కావాలి. ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా బతికే హక్కు ఉంది. దురదృష్టవశాత్తూ మనం అస్థిరత, భయం నీడలో బతుకుతున్నాం. రేపు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది' అని నోరా ఫతేహి అన్నారు.'యుద్ధం వల్ల సామాన్య ప్రజలు బలికావడంపై నోరా ఆందోళన వ్యక్తం చేశారు. అమాయక ప్రజల ప్రాణాలు పోవాలని ఎవరూ కోరుకోరు. ప్రతి ఏటా ఏదో ఒక దేశం మధ్య యుద్ధం లేదా మారణకాండ జరుగుతూనే ఉంది. ఇప్పుడు ఇది ఆగిపోవాలి. అందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, దేవుడిపై నమ్మకం ఉంచాలని కోరుకుంటున్నాను' అని వీడియోలో పేర్కొన్నారు.

